
# బీసీలంతా ఆలోచన చేయాలె..

**బీసీ వర్గాలు ఏకం కాకుండా ఆధిపత్యవర్గాల కుట్ర**

**బీసీ బిడ్డ 'కాసాని' గెలుపునకు బీసీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని పిలుపునిస్తున్న బీసీ నేతలు**



బీసీ కులాలను అణచివేతకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలకు ఓటు వేసే విషయంలో బీసీలంతా ఆలోచన చేయాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఎన్నో ఏండ్లుగా కులహంకారంతో ఆధిపత్య వర్గాలు కుట్ర చేసి బీసీ వర్గాలు ఏకం కాకుండా ప్రయత్నం చేస్తున్నాయని మండిపడుతున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేత ఒకరు బీసీలను చిన్నచూపు చూస్తూ చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమేనని నేతలు చెబుతున్నారు. అన్ని బీసీ వర్గాలు ఏకమైతే తమకు అధికారం దూరమవుతుందనే భయం కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టుకోవడం వల్లనే ఈ తరహా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అటువంటి నేతలు అధికారంలోకి రాకుండా బీసీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నేతలు సూచిస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలంతా క్రియాశీలకంగా పనిచేయాలని కోరుతున్నారు. చేవెళ్ల ఎన్నికతోనే బీసీ కులాలు రాజ్యాధికారానికి పునాది వేసుకోవాలని బీసీ నేతలు పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ)**

### జ్ఞానేశ్వర్ గెలుపు.. వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు



చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకుంటే చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది. ముఖ్యంగా వెనుకబడిన వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు అభివృద్ధి సాధిస్తాయి. అందుకు అన్ని కులమతాల ప్రజలు పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించాలి.

*- వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, తాండూరు*

### చేవెళ్ల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..



96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఎవరెన్ని కుట్రలు చేసినా, మోసాలు చేసినా చేవెళ్ల గడ్డపై కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది. బీసీల ముద్దు బిడ్డ కాసాని భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌కు బీసీల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది.

*- ఉమాశంకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తాండూరు*

### పార్టీలతో సంబంధం లేదు



రాజకీయ పార్టీలతో మాకు సంబంధం లేదు. పార్లమెంట్‌లో ముదిరాజ్‌లకు సంబంధించిన బాధలు, అమలుచేయాల్సిన చట్టపరమైన విషయాలు కాసానికి తెలుసు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి. జనరల్ సీట్లో పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్ బిడ్డ పోటీ చేయడం చాలా అనందంగా ఉన్నది.

*- మాణెయ్య, బీఆర్ఎస్ బీసీ సెల్ ముదిరాజ్ నవాబుపేట మండల అధ్యక్షుడు*

### ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు



ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలు నమ్మి మోసపోకుండా బీసీలమంతా ఈసారి ఐక్యతతో ముందుకు వెళ్తాం. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీసీలను గత ప్రభుత్వాలు జనరల్ సీట్లలో నిలిపిన సందర్భాలు లేవు. ప్రస్తుతం జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపిద్దాం.

*- వెంకటేశ్ ముదిరాజ్, నవాబుపేట*

### బీసీల గొంతు పార్లమెంట్‌లో వినిపిస్తారు



బీఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపిస్తే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసాని గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసానికే దక్కుతుంది. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు ఎంపీ బరిలో నిలిచే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

*- కమ్మరి శ్రీనివాస్, బీసీ నేత, షాబాద్*

### బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం



బీసీలంతా ఒక్కటై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు సక్రమంగా సీట్లు కేటాయించకుండా మోసం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలను గుర్తించి 50 శాతం ఎంపీ సీట్లు బీసీలకు కేటాయించడం గొప్ప పరిణామం. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు అవకాశం రావడం సంతోషకరం. *- సురేశ్ ముదిరాజ్, షాబాద్*

### కాసానికి బీసీలు అండగా నిలవాలి



చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు బీసీలందరూ ఏకతాటిపై వచ్చి గెలిపించుకోవాలి. గతంలో కేసీఆర్ రంజిత్‌రెడ్డికి, విశ్వేశ్వర్‌రెడ్డిలను నమ్మి టికెట్ ఇచ్చి గెలిపిస్తే వారు స్వలాభం కోసం పార్టీలు మారారు. అలాంటివారిని మళ్లీ గెలిపిస్తే బీసీలకు న్యాయం జరుగదు. బీసీల సమస్యలపై ఒక బీసీ నాయకుడు మాత్రమే పోరాడుతాడు తప్ప ఇతరులు పోరాడరు. *- వల్లూరి రమేశ్, ఆర్‌కేపురం*

### బీసీల సత్తా చాటుదాం



బీసీల ఓట్లను కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు వేసి బీసీల సత్తా ఏంటో చూపుదాం. కాంగ్రెస్, బీజేపీ చేవెళ్లలో అగ్రవర్ణ నాయకులకు టికెట్ ఇచ్చింది. కేసీఆర్ ఒక బీసీ నాయకుడైన జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించి బీసీలకు పెద్దపీట వేస్తున్నారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది.

*- సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, ఆర్‌కేపురం*

### ఎన్నికల్లో మా శక్తిని చాటుతాం



వెనుకబడిన వర్గాల ఐక్యతపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు సరైనవి కావు. ఏండ్ల తరబడి బీసీ వర్గాలను రాజకీయపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసానికి ఇవ్వడం ద్వారా ఈ వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. ఈ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌నుఅధిక మెజార్టీతో గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం. *- మోహన్ ముదిరాజ్, మియాపూర్*

### అహంకార వ్యాఖ్యలు సరికాదు



రాజకీయ సామాజిక సమానత్వం కోసం వెనుకబడిన వర్గాలు క్రియాశీలక పోరాటాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాయి. బీసీలు ఎల్లప్పుడూ ఐక్యతతోనే తమ సంక్షేమం కోసం పోరు చేస్తున్నాయి. ఇట్లాంటి సమయాల్లో బీసీల ఐక్యత పట్ల కాంగ్రెస్ నేతలు అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు. చేవెళ్లలో బీసీ బిడ్డ కాసానికి ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపుదాం.

*- చంద్రమోహన్ సాగర్, బీసీ సెల్ అధ్యక్షుడు, మియాపూర్*

### బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి



బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి చేకూరుతుంది. కాంగ్రెస్ నాయకులు బీసీల పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణం. ఇలాంటివారికి ఓటు హక్కు, ఐక్యతతోనే తగిన గుణపాఠం నేర్పించాలి. చేవెళ్లలో బీసీల ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.

*- రఘుముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి*

### అన్ని వర్గాల ప్రజలకు అండగా కాసాని



అన్ని వర్గాల ప్రజలకు కాసాని జ్ఞానేశ్వర్ అండగా ఉంటారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారు. గతంలో ఉద్యమ సమయంలోనూ ఆయన తనదైన శైలిలో ఉద్యమించి హక్కుల కోసం పోరాడారు. రాజకీయాలకతీతంగా బీసీలు సిద్ధమై బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి.

*- కొండల్‌ముదిరాజ్, కాటేదాన్*

### బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కడుతాం



రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. కాసాని పరిగి నియోజకవర్గానికి మంచి పరిచయమున్న నాయకుడు. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే జ్ఞానేశ్వర్‌కు ప్రజలు పట్టం కట్టాలి. ఇతర పార్టీలకు చెందిన నాయకులను గతంలో గెలిపించినా ఎప్పుడూ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు.

*- మందిపల్ వెంకట్,*
*పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి, కులకచర్ల*

### బీసీ అభ్యర్థితోనే న్యాయం సాధ్యం



బీసీలకు న్యాయం జరుగాలంటే బీసీ అభ్యర్థితోనే సాధ్యం అవుతుంది. చాలా ఏండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంటు నుంచి బీసీలకు ఏ పార్టీలు అవకాశం ఇవ్వలేదు. కాని బీఆర్ఎస్ అధినేత కాసాని జ్ఞానేశ్వర్‌కు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని బీసీల సత్తా ఏంటో నిరూపించాలి.

*- చాకలి అంజిలయ్య, మాజీ సర్పంచ్,*
*బొంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం*

# మీ ఆశీర్వాదమే.. బీసీ బిడ్డకు కొండంత అండ

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

మియాపూర్, ఏప్రిల్ 26: పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల సీటును వెనుకబడిన వర్గాల అభ్యర్థికి ఇచ్చి వారి పట్ల తన చిత్తశుద్ధిని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ చాటుకున్నారని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రజలంతా నిండు మనసుతో కాసాని జ్ఞానేశ్వర్‌ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకోసం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఎల్లమ్మబండలోని పలు కాలనీల్లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు సహా పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ వర్గాల సంక్షేమం కోసం తమ తొలి సీఎం కేసీఆర్ విశేష కృషి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలంతా అభివృద్ధిని కాంక్షించి కారు గుర్తుకు ఓటు వేయాలని, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. చేవెళ్ల గడ్డపై మూడోసారి ఎగిరేది గులాబీ జెండాయేనని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు, మహిళా నేతలు, కాలనీ సంఘాల నేతలు పాల్గొన్నారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

# అభివృద్ధిని చూసి.. కారు గుర్తుకు ఓటెయ్యండి



కేపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని, కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

**రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని**

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26:మాజీ సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని, కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని, కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేపీహెచ్‌బీ కాలనీ ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని, పేదలకు సంక్షేమ ఫథకాలు అందాయన్నారు. కాంగ్రెస్ నేతలకు హామీలు ఇవ్వడం తప్ప వాటిని అమలు చేసే సత్తాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాలనీలో జరిగిన అభివృద్ధిని చూడాలని.. మరోసారి కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎం.కృష్ణారెడ్డి, జనగాం సురేశ్‌రెడ్డి, కట్టా నర్సింగరావు, రాజేశ్‌రాయ్, సాయిశ్రీనివాస్, పాతూరి గోపి, వెంకట్‌రెడ్డి, గోపాల్, కృష్ణమూర్తి, శేఖర్‌రెడ్డి, కొదండ రామయ్య, గఫూర్, మహబుబ్, రాంబాబు నాయుడు, జీఎల్ఎన్ రెడ్డి, భవాని, భారతి, రమాదేవి, కన్నాలత, వెంకటలక్ష్మి, పద్మ, సుకన్య, సంగీత, సుబ్బలక్ష్మి, అనురాధ, కృష్ణకుమారి, పెద్దిరాజు ఉన్నారు.

**బాలాజీనగర్‌లో...**

బీఆర్ఎస్ పాలనలో కాలనీలు, బస్తీల్లో జరిగిన అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓటెయ్యాలని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు కోరారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని టి.అంజయ్యనగర్, ముస్కీపేట, చిత్తరమ్మనగర్, ప్రగతినగర్ కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, అధ్యక్షుడు ప్రభాకర‌గౌడ్, ఖాజాపాషా, ఫయాజ్, యాదుల్, ఖదీర్, సప్పడి శ్రీనివాస్, రవీందర్, సమీర్, అనితాశ్రీపాల్, సావిత్రి, స్వప్న, అన్నపూర్ణ, పద్మ, లావణ్య ఉన్నారు.

**లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం..**

మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం రాగిడి గెలపు కోసం కూకట్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, విష్ణు, మహేందర్ ఉన్నారు.

**రాగిడి గెలుపు ఖాయం**

అల్లాపూర్, ఏప్రిల్ 26: మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం దీమా వ్యక్తం చేశారు. శుక్రవారం డివిజన్ పరిధి రామారావునగర్, గణేష్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**బీఆర్ఎస్ ప్రచారం..**

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 26: సేవా కార్యక్రమాలతో అందుబాటులో ఉండే నాయకుడు లక్ష్మారెడ్డిని ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ కోరారు. రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తినగర్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

**జగద్గిరిగుట్టలో..**

కార్పొరేటర్ జగన్ నేతృత్వంలో జగద్గిరిగుట్ట మైసమ్మనగర్‌లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను గెలిపించాలని స్థానికులను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, స్థానిక నేతలు పాల్గొన్నారు.






బాలాజీనగర్‌లో కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీషా, మాజీ కార్పొరేటర్ బాబురావు, బీఆర్ఎస్ నాయకులు



రంగారెడ్డినగర్ గురుమూర్తినగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ విజశేఖర్‌గౌడ్



ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం



కూకట్‌పల్లిలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల కోసం ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని, మిగిలిన హామీలన్నింటిని అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, తుము వేణు, జశ్వంత్‌రావు, ప్రవీణ్‌కుమార్, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర, రేష్మా, రజిత, మేకలమైకల్, సంజీవరావు తదితరులు ఉన్నారు.



కేపీహెచ్‌బీకాలనీలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

## పిల్లల్లో అక్షరజ్యోతి వెలిగించాలి

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

జీడిమెట్ల, ఏప్రిల్ 26: పిల్లల్లో అక్షర జ్యోతి వెలిగించడం ద్వారానే జ్ఞానజ్యోతి వెలుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ తెలుగు తల్లినగర్(రాజీవ్ గృహకల్ప) వద్ద దళిత సంఘాల కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల త్యాగాల ఫలితమే నేటి మన జీవన గమనమన్నారు. మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, నిర్వాహకులు గౌనీ శంకర్, తారాసింగ్, కరాటే శ్రీను, కుమార్, జేమ్స్, గట్టు అశోక్, వీరేశం, శ్రీపాల్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేత అరెస్టు

మూసాపేట, ఏప్రిల్ 26: అక్రమ మార్గంలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 2 కేజీల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి సీఐ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సద్దాం హుస్సేన్(32) మూసాపేట ఆంజనేయనగర్‌లో నివాసం ఉంటూ లేబర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సులంభంగా డబ్బు సంపాదించాలని పశ్చిమ బెంగాల్ నుంచి గంజాయి కొనుగోలు చేసి లేబర్ అడ్డా మీద కూలీలకు విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. 2 కేజీల గంజాయి పట్టుబడింది. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.


## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26 : కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమాట 15, వంకాయ 23, బెండకాయ 28, పచ్చిమిర్చి 50, బజ్జిమిర్చి 28, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజి 17, ఫ్రెంచ్ బీన్స్ 75, క్యారెట్ 28, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 33, కీరా 23, దోసకాయ 15, సొరకాయ 9, పొట్లకాయ (1) 18, కందగడ్డ 70, ఉల్లిపోరక 65, ఉల్లిగడ్డ 19, మామిడికాయ(1) 10నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1)4నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు120, పండుమిర్చి 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# అదనంగా 11 పోలింగ్ కేంద్రాలు

**పలు కేంద్రాలు మార్పు**

మియాపూర్, ఏప్రిల్ 26: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోనే అతి పెద్దదైన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొననున్న అధికారులకు శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల సంసిద్ధత,రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఓటరు స్లిప్పుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు ఇంటి నుంచే ఓటింగ్ సహా ఇతర ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 622 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఓటర్ల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వాటి సంఖ్య సైతం స్వల్పంగా పెరిగింది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1600 ఓటర్లు మాత్రమే ఉండాలన్న ఎన్నికల నిబంధనల నేపథ్యంలో..ఆ నిబంధనను అనుసరించి అదనంగా మరో 11 పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. వీటికి తోడు పలు భవనాల పునర్నిర్మాణం నేపథ్యంలో.. వాటిల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను సైతం ఇతర ప్రాంతాల్లోని భవనాలకు మార్పు చేశారు. నియోజకవర్గంలో ఈ తరహాలో 5 పోలింగ్ కేంద్రాలు మార్పుకు గురి కాగా.. ఓటర్ల సంఖ్య నిబంధన మేరకు అదనంగా మరో 11 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే వీటికి ఎన్నికల సంఘం సైతం ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. బీఎల్‌వో సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు ఓటరు స్లిప్పుల పంపిణీని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అందరికీ స్లిప్పులు అందేలా చూడాలని ఏఆర్‌వో స్నేహ శబరీష్ ఆదేశించారు.



ఓటర్లకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌వోలు

- గత అసెంబ్లీ ఎన్నికల నుంచి 85 ఏండ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించగా.. ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా 257మంది వృద్ధులు ఇందుకు దరఖాస్తు (ఫాం.12డీ)చేసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏండ్లు దాటిన వృద్ధులకు అవకాశం కల్పించగా.. 350పైగా వినియోగించుకున్నారు. మే నెల మొదటి వారంలో ఈ ఓటింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోనే సేవలందిస్తాం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26:గచ్చిబౌలి డివిజన్ మధురానగర్ కాలనీ బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు అంజమ్మ, బాలమణిలు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవంలేదని, తాము ఎల్లప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉంటామన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు స్థానిక మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి వివరాలు వెల్లడించారు. గురువారం కొందరు కాంగ్రెస్ నాయకులు మధురానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పడం జరిగిందని, తాము కాంగ్రెస్‌లో చేరలేదని తెల్పి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దారుక్‌పల్లి నరేశ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు అంజమ్మ, బాలమణి

# మల్కాజిగిరిలో బీజేపీ ఇంటింటి ప్రచారం

**ఎంపీ అభ్యర్థి ఈటల**

బాలానగర్/కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 26: మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు ఆదరించి ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బాలానగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, మాధవరం కాంతారావు, శంకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉండాలంటే.. దేశాభివృద్ధి కోసం బీజేపీని ఆదరించాలని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి డివిజన్‌లో పాదయాత్రతో ప్రజలను కలిశారు. కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాదులను కలిసి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, బీజేపీ నేతలు ఉన్నారు.



కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీ నేతలు

## సద్గుర్ ది స్కూల్లో సమ్మర్ క్యాంపు శిక్షణా తరగతులు

దుండిగల్, ఏప్రిల్26: వేసవి సెలవులను ఈనెల 29 నుంచి మే 24వ తేదీ వరకు డ్రాయింగ్ వాటర్ కలర్ పెయింటింగ్, ఆయిల్ పెయింటింగ్, అక్రికలర్ కలర్ పెయింటింగ్, పొట్రేల్ డ్రాయింగ్, అనాటమి డ్రాయింగ్, నైఫ్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్ లాంటి వివిధ అంశాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు నిజాంపేట్‌లోని సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు ప్రముఖ నాసికా చిత్రకారులు సత్యవోలు రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల నుంచి ఆసక్తి గల వారు 9959971679, 9849 4990663 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## రహదారిపై వ్యర్థాల పారబోత

**ఓ నిర్మాణ సంస్థకు జీహెచ్ఎంసీ రూ.25వేలు జరిమానా**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26: నానక్‌రాంగూడలో రహదారిపై నిర్లక్ష్యంగా వ్యర్థాలను పారబోసిన సుమధుర నిర్మాణ సంస్థ తీరుపై శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు జరిమానాగా రూ.25వేలను విధించిన శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు ఇక ముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.25వేల జరిమానా రసీదును సుమధుర నిర్మాణ సంస్థ ప్రతినిదులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి పారిశుద్ధ్య విభాగం అధికారులు జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.